జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శనివారం 10 అక్టోబర్ 2026 పేజీలు:13








## షోకాజ్ నోటీసు ఇవ్వకుండా తొలగించే అధికారం ఎవరిచ్చారు?

- బీజేపీ మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డిని ప్రశ్నించిన అశోక్ గౌడ్..

**మాగనూరు, అక్టోబర్ 09(ప్రజా జ్యోతి)**

తనను మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించడంపై బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం మాగనూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

మిగతా 2 లో

# సమాచార హక్కు చట్టం అమలులో విజయకుమారికి రాష్ట్రస్థాయి పురస్కారం

## - గవర్నర్ చేతుల మీదుగా 'బెస్ట్ పర్ఫార్మింగ్ పీఐఓ' అవార్డు స్వీకరణ



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

సమాచార హక్కు చట్టం2005 అమలులో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయకుమారికి రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. తెలంగాణ సమాచార కమిషన్ అందించే 'బెస్ట్ పర్ఫార్మింగ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ' అవార్డును శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె అందుకున్నారు.సమాచార హక్కు చట్టం లక్ష్యాలైన పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచడం వంటి అంశాల అమలులో కనబరిచిన ప్రతిభకు ఈ గుర్తింపు లభించింది. జిల్లా విద్యాశాఖాధికారిణికి రాష్ట్రస్థాయి పురస్కారం దక్కడం మహబూబ్‌నగర్ జిల్లాకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

మిగతా 2 లో



## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో........

### శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

**మహమ్మదాబాద్అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

దేశాయిపల్లి × రోడ్ లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకత గా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల చిన్నారి విద్యార్థులు రంగులపూల తో బతుకమ్మనుపేర్చి వేడుక లో పాల్గొన్నారు.

మిగతా 2 లో



## ఈనెల 11 నుండి శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

### -నిత్యం గోపూజ,గణపతి, దుర్గా హోమాలు-భక్తులకు నిత్యం అన్నప్రసాద పంపిణీ

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రసమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శరన్ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 11 నుండి 20 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం, ఆలయ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు.ఈ నవరాత్రి ఉత్సవాలలో ఆలయంలో ప్రతి రోజు ఉదయం గోపూజ,అనంతరం 9:00 గంటలకు గణపతి హోమం, లక్ష్మీ దుర్గ అమ్మవారి హోమాన్ని భక్తులచే నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ శర్మ తెలిపారు. శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రతిరోజు పంచామృత అభిషేకాలు ఉదయం-సాయంత్రం వేళలలో సామూహిక మహిళా భక్తులచే లలితా సహస్రపారాయణ పఠనం,

మిగతా 2 లో



## ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వసతి గృహాల్లో విద్యార్థినుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

పెబ్బేరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలోని బీసీ బాలికల వసతి గృహంలో బుధవారం రాత్రి విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

మిగతా 2 లో

# ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

మొదటిపేజీ తరువాయి

విద్యార్థినులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, తాగునీరు, వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాలపై సంబంధిత అధికారులు, విద్యార్థినులను విచారించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులు స్పందిస్తూ మొత్తం 22 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు, వారందరినీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహంలో బుధవారం రాత్రి చికెన్ తో భోజనం చేసిన అనంతరం కొందరు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఈ ఘటనకు ఆహారం కలుషితం కావడం కారణమై ఉండవచ్చని తెలిపారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులకు వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వసతి గృహంలో తాగునీటి శుద్ధి యంత్రానికి సంబంధించిన ఫిల్టర్‌ను వెంటనే మార్చించాలని, పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు భోజనం వడ్డించే ముందు సంబంధిత అధికారులు తప్పనిసరిగా ఆహారాన్ని రుచి చూసి, నాణ్యతపై పూర్తి నమ్మకం కలిగిన తర్వాతే వడ్డించాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల్లో విద్యార్థినుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ



శాఖ అధికారిని ప్రమీల, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## షోకాజ్ నోటీసు ఇవ్వకుండా తొలగించే అధికారం ఎవరిచ్చారు?

మొదటిపేజీ తరువాయి

తనకు షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డిని ప్రశ్నించారు. పార్టీ నిబంధనల ప్రకారం తన వివరణ తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అశోక్ గౌడ్ పేర్కొన్నారు. పదవులు ముఖ్యం కాదని, పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల ఆత్మగౌరవమే ముఖ్యమని అన్నారు. తాను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు ఈ. ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు భరత్ కుమార్, ఆనంద్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు భీమ్రాజ్, సురేష్, పరశురాం, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...

మొదటిపేజీ తరువాయి

బతుకమ్మ పాటలతో సందడి చేశారు పాఠశాల ప్రిన్సిపల్ ప్రహ్లాద్ రెడ్డి బతుకమ్మ విశిష్ట తను వివరిస్తూ తెలంగాణ ఆడపడుచులకు, ఆత్మీయతకు ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ మన తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయలను ప్రపంచానికి చాటి చెబు తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

## ఈనెల 11 నుండి శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి

సామూహిక కుంకుమా ర్చన కార్యక్రమాలు ఉంటాయని,ప్రదోష కాలంలో అమ్మవారికి పల్లకి సేవ,ఈ నెల 11వ,తేది నుండి ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరణ నిర్వహిస్తామని, కోరినవారికి ప్రతిరోజు చిన్నా న్నారులకు అక్షరాభ్యాసాలు,అన్నప్రాస కార్యక్రమా లు ఉంటాయాన్నారు. ఈ నవరాత్రులలో మహిళా భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పించవచ్చు ని,అమ్మవారిని బాలాత్రిపుర సుందరిదేవి, గాయత్రీదేవి,అన్నపూర్ణాదేవి,లలిత త్రిపుర సుందరి దేవి,సరస్వతి దేవి,దుర్గాదేవి,మహాలక్ష్మి దేవి,మహిషాసు ర మర్దిని,రాజ రాజేశ్వరి దేవి అలంకరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు గోపూజ, అభిషేకాలు,హోమాలు,అక్షరాభ్యాసాలు,అన్నప్రాసన, కుంకు మార్చనల కార్యక్రమాలలకు 9441303182,9494267558 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

# పెద్దమారూర్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

- పూల పండుగ.. విద్యార్థుల సందడి- బతుకమ్మ పాటలతో మారుమోగిన పాఠశాల

చిన్నంబావి, 10 అక్టోబర్ (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ ప్రాథమిక కోన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అలివేల పాఠశాల యజమాన్యం, విద్యారులు అంగరంగ వైభవంగా శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల తంగేడు, గునుక, బంతి పూలను సేకరించి బతుకమ్మ ను





పాఠశాల ఆవరణ లో అందంగా పేర్చారు. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో కోలాటలు ఆడుతూ నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకు న్నాయి. దీంతో పాఠశాల హెచ్ఎం అలివేలు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృ తి సాంప్రదాయాలకు నిలయం బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అలివేల,ఉపధ్యాయురాలు ,పి షబానా బేగం శివలీల,సత్తూర్ పుష్పావతమ్మ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలులో విజయకుమారికి రాష్ట్రస్థాయి పురస్కారం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా విజయకుమారికి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పంటల క్షేత్ర సందర్శనలో రైతులకు శాస్త్రీయ సూచనలు







**గద్వాల అక్టోబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లాలోని యెర్రవల్లి, గద్వాల మండలాల పరిధిలో ఉన్న బీచుపల్లి,అనాతపురం,పూడూరు,కొండపల్లి గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,గద్వాల సమన్వయకర్త డాక్టర్ పి. అర్చన,ఆర్‌విఆర్‌ఎస్ శాస్త్రవేత్తలు ఎ.శ్రీరామ్,డాక్టర్ కె.మమత,డాక్టర్ జి.మాధురితో కలిసి పంటల క్షేత్ర సందర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వరి,మిరప,కంది,బెండ, పత్తి పంటలను పరిశీలించి,పంటల ఎదుగుదల,చీడపీడల ఉధృతి,రైతులు అనుసరిస్తున్న యాజమాన్య పద్ధతులను సమీక్షించారు.పంటల్లో ఎదురవుతున్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్న డాక్టర్ పి.అర్చన,వాటి నివారణకు శాస్త్రీయ సూచనలు అందించారు.పత్తి:పత్తి పంట కోత దశలో ఉన్నట్లు గుర్తించారు.కొన్ని పొలాల్లో గులాబీ రంగు కాయతొలుచు పురుగు (పింక్ బోల్‌వార్మ్) ఉనికిని గమనించారు.పంట పరిపక్వత, పొలాల పరిస్థితులను బట్టి నవంబర్ మొదటి పక్షంలోగా మిగిలిన పత్తి కోతలను పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.మిరప: బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్న మిరప పంటలో ఆకులు పైవైపుకు ముడుచుకునే లక్షణాలను గుర్తించారు.తామర పురుగుల నివారణకు ఇప్పటికే ఏడుసార్లు మందులు పిచికారీ చేశామని,ప్రస్తుతం పురుగుల ఉధృతి గణనీయంగా తగ్గిందని రైతులు తెలిపారు.బెండ: సుమారు రెండు నెలల వయస్సు కలిగిన బెండ పంటలో 43వ కోత దశను పరిశీలించారు.కాయతొలుచు పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ మందును పిచికారీ చేసినట్లు రైతు వివరించారు.వరి:వరి పంట క్రియాశీల పిలకల దశలో ఉన్నట్లు గుర్తించారు.పంటలో వెన్ను మైట్ (పానికిల్ మైట్) సమస్యను గుర్తించిన శాస్త్రవేత్తలు,పురుగు లక్షణాలను నిర్ధారించిన అనంతరం వరి పంటకు అనుమతించబడిన తగిన పురుగుమందును లేబుల్‌పై పేర్కొన్న సూచనల ప్రకారం మాత్రమే వినియోగించాలని సూచించారు.అలాగే కంది పంటను పరిశీలించి,దాని ఎదుగుదల,ఆరోగ్య పరిస్థితులను అంచనా వేశారు.ఈ క్షేత్ర సందర్శనలో ఐదుగురు రైతులు పాల్గొన్నారు.పంటల్లో చీడపీడలను గుర్తించడం,వాటి నివారణ చర్యలు, శాస్త్రీయ పంట యాజమాన్య పద్ధతులపై శాస్త్రవేత్తలు రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.

## మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**మల్దకల్ అక్టోబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్‌లో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి అధ్యక్షతన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి,తంగేడు ఆకులు,వివిధ రకాల బంతిపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ అని పేర్కొన్నారు.తెలంగాణ ఆడపడుచులు,మహిళలు,రైతులు ఈ పండుగను దాదాపు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సంపదతో నిండాలని కోరుకుంటూ బతుకమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు.విద్యార్థులు



మన సంస్కృతి,సంప్రదాయాలను గౌరవిస్తూ,భావితరాలకు వాటి విశిష్టత తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రామాంజనేయులు గౌడ్, నర సింహులు, అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, శ్రీకాంత్,సుధాకర్,కమలహాసన్,ఇష్తికర్,రంగస్వామితో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు సాధించిన మాధురి..

### కూతురి చదువు కోసం శ్రమించిన తండ్రి..

**మాగనూర్ అక్టోబర్ 09(ప్రజా జ్యోతి)**

పేదరికాన్ని అధిగమించి డాక్టర్ కావాలనే కలను నిజం చేసుకుంటోంది మాగనూర్‌కు చెందిన బులిమెని మాధురి. వనపర్తి ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించి ప్రశంసలు అందుకుంటోంది.మాధురి తండ్రి ఆంజనేయులు వ్యవసాయం చేస్తూ, చిన్నచిన్న విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా, తల్లి వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ మాధురి చదువులో పట్టుదలతో ముందుకు సాగింది. మాగనూర్‌లో ఏడో తరగతి వరకు, మక్తల్‌లో పదో తరగతి వరకు చదివి, మహబూబ్‌నగర్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఆమె విజయం గ్రామస్తులకు, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.



# కేసీఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేశారు

## బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు

### - గద్వాల జిల్లా దశాబ్ది సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 5కే రన్

**గద్వాల అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకల్లో భాగంగా 5కే రన్ నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గద్వాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌తో కలిసి ప్రారంభించారు. పాత బస్టాండ్ నుంచి ప్రారంభమైన 5కే రన్ కృష్ణవేణి చౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా వైఎస్సార్ చౌక్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ, గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా యువతతో కలిసి 5కే రన్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు చేయడమే కాకుండా నూతన కలెక్టరేట్ భవనం, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఎస్పీ కార్యాలయం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాలు జిల్లా అభివృద్ధికి దోహదపడ్డాయని అన్నారు.



#### ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం అవసరం

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రస్తుత జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి కారణంగా ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి వ్యాయామం, నడక, పరుగు వంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. 5కే రన్ కేవలం పరుగు మాత్రమే కాదని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా



నిర్వహించిన నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జి. రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, సంటెన్న, టీఎన్ఆర్ జగదీష్, దుబన్న, గువ్వల గోపాల్, నరసింహులు, మోహన్ యాదవ్, చిత్తరి కిరణ్, కమ్మరి రాము, రామకృష్ణ, కోటేష్, కురవ పల్లయ్య, బీచుపల్లి, వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, వినయ్, శేఖర్ నాయుడు, రాముడు, శ్రీరాములు, ముని మౌర్య, మాలిక్, నవీన్, అరవింద్, రాము, తిమ్మప్ప, మహేష్, లక్ష్మణ్, రంగస్వామి, రాఘవేంద్ర, ప్రవీణ్, అశోక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# పీఎం శ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మల్దకల్ అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మల్దకల్‌లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి. సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యతా భావం, సృజనాత్మకత, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి ఇష్టంగా వివిధ రకాల పూలతో అలంకరించి, పేర్చిన బతుకమ్మలను విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.







# పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు.. ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు!

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:**

మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు తూముకుంట, గోపాల్‌దిన్నె, బొల్లారం, సంగినేనిపల్లి, వల్లభాపురం, రంగవరం, గోవర్ధనగిరి, సంపత్‌రావుపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మల అలంకరణ ఆటపాటలతో సందడి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థులు వివిధ రకాల రంగురంగుల పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, బొడ్డెమ్మ ఆటలు, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థుల ఆటపాటలు పాఠశాల ప్రాంగణాల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ఐకమత్యం, సంతోషం, ప్రకృతి పట్ల ప్రేమను చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ర్యాలీగా తీసుకెళ్లి నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కిరణ్, వీపనగండ్ల బీసీ కాలనీ ఉపాధ్యాయురాలు కల్పన, ఉపాధ్యాయులు క్రాంతి, మురళి, నారాయణమ్మ, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు కమల, పారిజాత, లక్ష్మి, మాధవి, హెల్పర్లు ఉడుత రాధమ్మ, నీరజ, కృష్ణవేణి, సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

### - శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

**మహమ్మదాబాద్అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

దేశాయిపల్లి × రోడ్ లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకత గా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల చిన్నారి విద్యార్థులు రంగులపూల తో బతుకమ్మనుపేర్చి వేడుక లో పాల్గొన్నారు బతుకమ్మ పాటలతో సందడి చేశారు పాఠశాల ప్రిన్సిపల్ ప్రహ్లాద్ రెడ్డి బతుకమ్మ విశిష్ట తను వివరిస్తూ తెలంగాణ ఆడపడుచులకు, ఆత్మీయతకు ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ మన తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయలను ప్రపంచానికి చాటి చెబుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ నిహారిక

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**




రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శుక్రవారం బిజినపల్లి మండలపరిధిలోని వట్టెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నిహారిక హాజరయ్యారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని,అవగాహన కలిగి ఉండడం వల్ల సమాజంలో నేరాలు జరగకుండా అరికట్టవచ్చని తద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించవచ్చున్నారు.అదనంతరం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అంది స్తున్న ఉచిత న్యాయసేవల గురించి అవగాహన క ల్పిస్తూ న్యాయ వాదిని పెట్టుకునే స్తోమత లేని వారికి మాసంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని,ఎవరికైనా ఉచిత న్యాయ సలహాలు కావాలంటే 15100 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేసి ఉచిత న్యాయఎసహాయం పొందవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,సర్పంచ్ జ్యోతిశంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హజ్రత్ షేక్ అలీషా 40వ ఉర్సు మహోత్సవాలు

## పెబ్బేరు వేదికగా నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు.

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

హజ్రత్ షేక్ అలీ షా చిస్తీఅల్ ఖాద్రి మీర్జై సుల్తానీ అసదీ హరూన్ గారి 40వ ఉర్సు మహోత్సవాలను పురస్కరించుకుని పెబ్బేరులో నాలుగు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ముస్లిం మైనారిటీ యూత్, పెబ్బేరు నిర్వాహకులు తెలిపారు.






**కార్యక్రమాల వివరాలు**

గుసుల్ షరీఫ్: 08-10-2026, గురువారంగంధము: 09-10-2026, శుక్రవారంరోజు సాయంత్రం 6 గంటలకు గంధం బయలుదేరి హజ్రత్ షేక్ అలీషా తాతయ్య గారి సమాధి దగ్గర చేరి గంధం మహోత్సవ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. దీపారాధన: 10-10-2026, శనివారం సాయంత్రం 6 గంటలకు గ్రామ ప్రజలందరికీ కోసం తాతయ్య ఆశీస్సులతో అన్నకు ప్రసాద కార్యక్రమం ఉంటుంది. కత్మే ఖురాన్: 11-10-2026, ఆదివారం రోజు కత్మే ఖురాన్ పఠనంతో కార్యక్రమం ముగిస్తుందిఈ ఉర్సు మహోత్సవాలకు భక్తులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.వేదిక: పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా, తెలంగాణ. ఆయోజకులు:ముస్లిం మైనారిటీ యూత్ పెబ్బేరు.



# మాంటిస్సోరి హై స్కూల్ లో ఘనంగా బతుకమ్మ ముందస్తు సంబరాలు.

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల మాంటిస్సోరి హై స్కూల్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా, దసరా సెలవులను పురస్కరించుకొని పాఠశాల చివరి రోజున ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతి తరగతి విద్యార్థిని, విద్యార్థులు రకరకాల, రంగురంగుల పువ్వులను సేకరించి బతుకమ్మలు తయారు చేసి, బతుకమ్మ పాటలకు నృత్యాలతో అలరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా సంస్కృతి, సాంప్రదాయాలలో పాల్గొని, కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.




# 16 గంటల క్లిష్టమైన బ్రెయిన్ బైపాస్ సర్జరీ విజయవంతం

## - 24 ఏళ్ల యువకుడిలో ప్రాణాంతక జెయింట్ ఎంసీఏ అన్యూరిజమ్‌కు అరుదైన చికిత్స

## - రెండు సెరిబ్రల్ బైపాస్‌లు, రెండు అన్యూరిజమ్ క్లిప్‌లతో మెదడుకు రక్తప్రసరణను కాపాడిన వైద్యులు

**మహబూబ్ నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అరుదైన, అత్యంత క్లిష్టమైన సెరెబ్రోవాస్క్యులర్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రెండు నెలలుగా పదేపదే తలనొప్పితో బాధపడుతున్న 24 ఏళ్ల యువకుడిలో ప్రాణాంతక ప్రమాదం ఉన్న జెయింట్ మిడిల్ సెరిబ్రల్ ఆర్టరీ (ఎంసీఏ) అన్యూరిజమ్‌ను గుర్తించి, సుమారు 16 గంటల పాటు శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా చికిత్స అందించారు.అన్యూరిజమ్ పరిమాణం, దాని స్థానం, మెదడులోని రక్తనాళాల సంక్లిష్ట నిర్మాణాన్ని పరిగణనలోకి తీసుకున్న వైద్య బృందం.. మెదడుకు సాధారణ రక్తప్రసరణను కాపాడుతూ అన్యూరిజమ్‌ను నియంత్రించేందుకు రెండు సూపర్‌ఫిషియల్ టెంపోరల్ ఆర్టరీమిడిల్ సెరిబ్రల్ ఆర్టరీ బైపాస్‌లను ఏర్పాటు చేసింది. అనంతరం రెండు ప్రత్యేక అన్యూరిజమ్ క్లిప్‌లతో దానిని రక్తప్రసరణ నుంచి పూర్తిగా వేరు చేశారు. శస్త్రచికిత్స సమయంలో నిర్వహించిన ఐసీజీ (ఇండోసైనైన్ గ్రీన్) యాంజియోగ్రఫీ ద్వారా అన్యూరిజమ్ విజయవంతంగా వేరైనట్లు, రెండు బైపాస్‌లు సమర్థంగా పనిచేస్తున్నట్లు, మెదడుకు తగినంత రక్తప్రసరణ కొనసాగుతున్నట్లు వైద్యులు నిర్ధారించారు. సుమారు 16 గంటల పాటు అత్యంత క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచికిత్స అనంతరం రోగి ఎలాంటి ముఖ్యమైన నాడీ సంబంధిత లోపాలు లేకుండా కోలుకున్నారు. ప్రస్తుతం తన రోజువారీ పనులను స్వయంగా చేసుకునే స్థితిలో ఉన్నారు.ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. బి. జయానంద్ సుధీర్ మాట్లాడుతూ, జెయింట్ ఎంసీఏ అన్యూరిజమ్‌ల చికిత్సలో మెదడుకు సాధారణ రక్తప్రసరణను కాపాడటం అత్యంత కీలకమని తెలిపారు. అన్యూరిజమ్‌ను సురక్షితంగా నియంత్రించడంతో పాటు మెదడుకు తగినంత రక్తప్రసరణ అందేలా రెండు బైపాస్‌లు ఏర్పాటు చేసి, అనంతరం క్లిప్పింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు వివరించారు. అసోసియేట్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. వంశీ రెడ్డి పరపతి మాట్లాడుతూ, అధునాతన సెరెబ్రోవాస్క్యులర్ మైక్రోసర్జరీ, బైపాస్ పద్ధతులు, శస్త్రచికిత్స సమయంలో యాంజియోగ్రఫీ ద్వారా రక్తప్రసరణను అంచనా వేయడం ఈ చికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.జెయింట్ ఇంట్రాక్రానియల్ అన్యూరిజమ్‌ల వంటి సంక్లిష్టమైన మెదడు రక్తనాళాల సమస్యలకు ప్రత్యేక నైపుణ్యం, అధునాతన శస్త్రచికిత్సా పద్ధతులు, సమగ్ర వైద్య పర్యవేక్షణ అవసరమని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# రసాయన రహిత సాగుతో ఆరోగ్యకరమైన సమాజం

## - సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి: డీడీ వెంకటేష్

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**




రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ వెంకటేష్ పిలుపునిచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా కృషి సఖీలకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. రసాయనాల అధిక వినియోగం వల్ల ఆహార కలుషితం, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వెంకటేష్ పేర్కొన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంలో కృషి సఖీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. జిల్లాలో ఎంపిక చేసిన క్లస్టర్ గ్రామాల్లో మొత్తం 1,220 మంది రైతులతో సహజ వ్యవసాయం చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా ఐదు అంచుల ప్రకృతి వ్యవసాయ పద్ధతి, గో ఆధారిత సాగు, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ, భూసార పరీక్షలు, విత్తనాల ఎంపిక, నేల సారవంతం పెంపు వంటి అంశాలపై క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు రాంపాల్, మాధవి, శిక్షణ నిర్వాహకులు, ఎకో క్లబ్, పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ సిబ్బంది, కృషి సఖీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**

నాగర్‌కర్నూల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్‌మోహన్ తెలిపారు.ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు సఖి కో–ఆర్డినే టర్ సునీత,4వ, వార్డు కౌన్సిలర్ వసంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో రంగురంగుల బతుకమ్మలను పేర్చి,గౌరమ్మలను ఏర్పాటు చేసి,బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా బతుకమ్మ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసి ట్యాంక్ బండ్ లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య,వనిత,ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ, దశరథం, శోభారాణి, పూజ,ముజఫర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు లలిత జ్ఞాపకార్థ కూడిక , ఈ కూడికకు అందరూ ఆహ్వానితులే

**ఇటిక్యాల (ప్రజాజ్యోతి) అక్టోబర్ 09:**

పాము కాటు వలన 05 వ తేది సోమవారం సాయంత్రం లలిత మరణించింది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నె గ్రామంలో రైతు పొలంలో సోమవారం పతి తీస్తుండగా సాయంత్రం ఆరు గంటలకు ఇంటికి వచ్చే సమయంలో అకస్మతంగా పాము కాటు కి గురై మరణించడం జరిగింది. "ఐదు రోజుల్లో విజ్ఞాపన"కూడిక 10వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు గోపాల్ దీన్నె గ్రామంలో ప్రార్థన కూడిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కూడికకు అందరూ ఆహ్వానితులే ప్రతి ఒక్కరు వచ్చి నా భార్య ఆత్మకు శాంతి చేకూర్చ విధంగా కార్యము జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ఇట్లు మృతురాలు లలిత భర్త గోపాల్.. సెల్ నెంబర్ 9000813004.



## పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

పెబ్బేర్ మున్సిపాలిటీలోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ప్రాంగణం నందు బతుకమ్మ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి లావణ్య రంగారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయిని బృందం మరియు విద్యార్థులు రంగురంగుల పూలను తంగేడు పూలను పేర్చి ఎన్నో రకాలైన బతుకమ్మలను తయారు చేసి పాఠశాల ప్రాంగణం నందు ఉంచి భక్తిశ్రద్ధలతో పూజించి, తదనంతరం రకరకాల బతుకమ్మ పాటలతో, కోలాటాలతో ఆడి పాడి పాఠశాల యందు ఒక పండగ వాతావరణం నెలకొల్పారు. తదనంతరం కరస్పాండెంట్ శ్రీమతి లావణ్య రంగారెడ్డి గారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. చివరగా కోలాటాలతో బతుకమ్మను సాగనంపుతూ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.



# పిల్లలమర్రికి పర్యాటక కళ..

## రూ.2.5 కోట్లతో ఆధునిక హంగులు!

### - పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 ( ప్రజా జ్యోతి బ్యూరో):**

మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం పిల్లలమర్రిని ఆధునిక సౌకర్యాలతో ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించిన ఆమె, పర్యాటక, అటవీ, మత్స్య, విద్య, పురావస్తు శాఖల ఆధ్వర్యంలో రూ. 2.5 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సందర్శకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు సైన్స్ మ్యూజియాన్ని బిర్లా సైన్స్ మ్యూజియం తరహాలో ఆధునికీకరించాలని, చిల్డ్రన్స్ పార్కులో కొత్త ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పురావస్తు ప్రదర్శనశాలలో చారిత్రక వస్తువుల ప్రాధాన్యతను వివరించే సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత భవనాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పిల్లలమర్రి మర్రిచెట్టు పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపునకు ప్రాధాన్యత ఇవ్వాలని, సందర్శకులకు తాగునీరు, చెత్తబుట్టలు వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సుమారు 85 జింకలు ఉన్న జింకల పార్కులో వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సుమారు 27 ఏళ్ల క్రితం నిర్మించిన ఆక్వేరియాన్ని ఆధునికీకరించి, 3డీ గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన ప్రదర్శనలతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పిల్లలమర్రిలోని అన్ని పర్యాటక ఆకర్షణలను సమగ్రంగా అభివృద్ధి చేసి సందర్శకులకు మెరుగైన అనుభూతి కల్పించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, డీఆర్వో ఎ. నిర్మల, డీఎఫ్‌వో ఎం. నవీన్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి జె. రాజశేఖర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి రాధా రోహిణి, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన మహబూబ్‌నగర్ మహిళా పోలీస్!

### - ఆర్మ్ రెజ్లింగ్‌లో కాంస్య పతకం సాధించిన కానిస్టేబుల్ రాధిక

### - అభినందించిన జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన మహిళా కానిస్టేబుల్ జి.రాధిక సత్తా చాటారు. 75వ అఖిల భారత పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్2026లో మహిళల 90+ కిలోల ఆర్మ్ రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచారు. అడ్డకల్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాధిక సాధించిన ఈ విజయంపై జిల్లా ఎస్పీ దరావత్ జానకి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో రాధికను ఎస్పీ అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. రాధిక విజయం పోలీస్ శాఖలోని క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల, క్రీడాస్ఫూర్తికి నిదర్శనమని కొనియాడారు.



#### పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

పోలీస్ సిబ్బందిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ క్యాలెండర్‌ను అఖిల భారత పోలీస్ స్పోర్ట్స్ మీట్ క్యాలెండర్‌తో అనుసంధానం చేయడం, వివిధ క్రీడల్లో క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా సిబ్బందికి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు మరింత పెరుగుతున్నాయని వివరించారు. ఈ విధానం వల్ల జాతీయ స్థాయి పోటీలకు ముందుగానే ప్రణాళికాబద్ధంగా సిద్ధమయ్యేందుకు, అవసరమైన శిక్షణ పొందేందుకు సిబ్బందికి తగిన సమయం లభిస్తుందని పేర్కొన్నారు.

#### జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

కానిస్టేబుల్ రాధిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ జానకి ఆకాంక్షించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూనే క్రీడల్లో పతకాలు సాధించడం ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# కళాశాల ప్రిన్సిపాల్ని వెంటనే సస్పెండ్ చేయాలి

## - ABVP వనపర్తి జిల్లా కన్వీనర్ దేవర్ల కార్తీక్

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

పెబ్బేరు ప్రభుత్వ మహిళా కళాశాల హాస్టల్‌లో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా అధికారుల వ్యవహారశైలిని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తీవ్రంగా ప్రశ్నిస్తోంది. విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిన వెంటనే ఉదయం 10:30 గంటల నుంచి 11:00 గంటల మధ్య ఏబీవీపీ విద్యార్థి నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని, హాస్టల్‌తో పాటు ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థినులకు వైద్య సహాయం అందించేందుకు స్వయంగా అంబులెన్స్‌కు ఫోన్ చేసి రప్పించి, బాధితులను ఆసుపత్రికి తరలించడంలో కీలక పాత్ర పోషించారు.విద్యార్థినులకు సహాయం అందించేందుకు విద్యార్థి నాయకులు ఉదయం నుంచి గంటల తరబడి అక్కడే ఉండి శ్రమించారు. కనీసం మధ్యాహ్న భోజనం చేయకుండా, తాగడానికి మంచినీరు కూడా లేకుండా విద్యార్థినుల ఆరోగ్యమే ముఖ్యమని భావించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విద్యార్థినుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వారికి అవసరమైన సహాయం అందేలా కృషి చేశారు.అయితే, విద్యార్థి నాయకులు ఉదయం నుంచే క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తుంటే, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) చివరి సమయంలో సంఘటన స్థలానికి చేరుకుని హడావుడి చేయడం ఏమిటని ఏబీవీపీ ప్రశ్నిస్తోంది. ఉదయం నుంచే విద్యార్థినులు అస్వస్థతకు గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో స్పందించాల్సిన అధికారులు ఆలస్యంగా రావడానికి కారణమేంటి? విద్యార్థి నాయకులు ముందుగానే స్పందించి సహాయక చర్యలు చేపడితే, ఉన్నతాధికారులు మాత్రం చివరి సమయంలో వచ్చి హడావుడి చేయడం వెనుక ఉద్దేశమేంటి? అని ప్రశ్నిస్తోంది.ఒక పట్టణ పరిధిలోని ప్రభుత్వ మహిళా కళాశాల హాస్టల్‌లో ఇంత తీవ్రమైన ఘటన చోటుచేసుకున్నప్పటికీ, జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందడంలో ఎందుకు జాప్యం జరిగింది? ఉదయం జరిగిన ఘటనపై సాయంత్రం వరకు అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడానికి కారణమేంటి? జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ, సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాల్సిన బాధ్యత అధికారులకు లేదా? అనే ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలి.ముఖ్యంగా, ఏబీవీపీ నాయకులు పలుమార్లు డీఈఓకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించేందుకు ప్రయత్నించినప్పటికీ సరైన స్పందన లభించలేదని ఆరోపిస్తున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన అత్యవసర పరిస్థితిలో పదేపదే ఫోన్ చేసినా స్పందించకపోవడానికి కారణ మేంటి? సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు జరిగింది? అత్యవసర సమయంలో అందుబాటులో ఉండాల్సిన అధికారి స్పందించకపోవడం బాధ్యతారాహిత్యం కాదా? దీనిపై డీఈఓ స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది.విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో ఘటనను రాజకీయ కోణంలోకి తీసుకెళ్లడం సరికాదు. ఉదయం నుంచే విద్యార్థి నాయకులు అక్కడ ఉండి విద్యార్థినులకు అండగా నిలిచి, అంబులెన్స్‌ను రప్పించి, వైద్య సహాయం అందేలా కృషి చేస్తే, అధికారులు చివరి సమయంలో వచ్చి హడావుడి చేయడం కంటే ముందుగానే స్పందించి ఉంటే విద్యార్థినులకు మరింత మెరుగైన సహాయం అందేది కాదా? అని ఏబీవీపీ ప్రశ్నిస్తోంది.కావున, ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపించాలని,



విద్యార్థినులు అస్వస్థతకు గురవడానికి గల కారణాలను గుర్తించాలని, అధికారులకు సమాచారం ఎప్పుడు అందింది, వారు ఎప్పుడు స్పందించారు, డీఈఓకు చేసిన ఫోన్ కాల్స్‌కు ఎందుకు స్పందన రాలేదనే అంశాలను విచారణలో భాగంగా పరిశీలించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది. హాస్టల్‌లో ఆహార నాణ్యత, తాగునీరు, పరిశుభ్రత, నిర్వహణ లోపాలను పరిశీలించడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలిన సంబంధిత అధికారులపై, కళాశాల ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలి.విద్యార్థి నాయకులు ఉదయం నుంచే విద్యార్థినులకు అండగా నిలిస్తే, అధికారులు చివరి సమయంలో వచ్చి హడావుడి చేయడం ఎందుకు? అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు? ఈ ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలి. విద్యార్థి నులకు న్యాయం జరిగే వరకు, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగిస్తుంది.

---

# "జడ్చర్లలో వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు..

## నిబంధనలు పాటించని ఆర్ జే ఆర్ హెర్బల్ క్లినిక్ మూసివేత"

### - జడ్చర్లలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు

### - రికార్డులు, వైద్యుల వివరాలు, ఫార్మసీ నిర్వహణలో నిబంధనల ఉల్లంఘన గుర్తింపు




**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులు, క్లినిక్‌లు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాల్సిందేనని వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. నిబంధనలు పాటించకపోవడాన్ని గుర్తించిన అధికారులు జడ్చర్ల పట్టణంలోని ఆర్ జే ఆర్ హెర్బల్ క్లినిక్‌ను మూసివేశారు. మహబూబ్‌నగర్ రోడ్డులో నిర్వహిస్తున్న ఈ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఏ. శ్రీనివాసులు శుక్రవారం తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లినిక్‌లోని రికార్డులు, వైద్యుల వివరాలు, ఫార్మసీ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో నిబంధనలను పాటించకపోవడాన్ని గుర్తించిన అధికారులు క్లినిక్‌ను మూసివేయించారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆసుపత్రులు, క్లినిక్‌లు నిర్దేశిత నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య సంస్థల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.నిబంధనలను ఉల్లంఘించే వైద్య సంస్థలపై చట్టప్రకారం




చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో నోడల్ అధికారి డాక్టర్ శివకాంత్, జిల్లా మాస్ మీడియా అధికారి జి. నర్సింహారెడ్డి, హన్మంతు హెల్త్ ఎడ్యుకేటర్, సుభాష్ చంద్ర పాల్గొన్నారు.

# లక్ష్యంతో ముందడుగు వేయాలి... సైబర్ మోసాలకు దూరంగా ఉండాలి!

## - విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎస్పీ జానకి






**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, క్రమ శిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు నిరుత్సాహపడకుండా విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వృత్తి విద్య ద్వారా సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, నిజాయితీ, మంచి నడవడికతో జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు. డిజిటల్ యుగంలో గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయడం, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేయర్ గుమ్మాల మమత, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్, డబ్ల్యూపీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపల్ జంగయ్య, సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, పోలీసు అధికారులు, సుమారు 1,400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం

**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతిని)**



గద్వాల జిల్లా మానవపాడు మండలం బోరవెల్లి స్టేజి వద్ద ఘోర శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఉండవల్లి మండలంలోని పుల్లూరు వసతి గృహం నుండి దసరా సెలవులకు కూతురును బైక్‌పై సొంతూరికి ద్విచక్ర వాహనంపై తండ్రి తీసుకెళ్తుండగా 44వ జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో తండ్రీకూతుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వీరు కోదండాపురం గ్రామానికి చెందిన వారని సమాచారం.



# ఎల్.నీ.నో... సాకుతో ధరల మోత!

## కరువు భయంతో నిత్యావసరాల ధరలకు రెక్కలు..పేదలపై పెరుగుతున్న భారం

## నిల్వలపై తనిఖీలు చేపట్టి ధరలు నియంత్రించాలని ప్రజల విజ్ఞప్తి

**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**






కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో అయిజ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోంది.సన్న బియ్యం 24 కిలోల ప్యాకెట్ సుమారు రూ.1,800 వరకు విక్రయిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. బియ్యం, పప్పులు, నూనెలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో రోజువారీ కుటుంబ అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారిందని వారు వాపోతున్నారు.కరువు వస్తుందనే అంచనాలతో కొందరు వ్యాపారులు ముందస్తుగా సరుకులను అధికంగా నిల్వ చేసుకుంటే, మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదాములు, దుకాణాల్లో ఉన్న నిత్యావసర సరుకుల నిల్వలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. అదేవిధంగాప్రజలపై అనవసరమైన ధరల భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా సరుకులను నిల్వ ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు గుర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయిజ పట్టణంలోని అనేక ప్రాంతాలలో రిటైల్ గా బియ్యం జొన్నలు రాగులు గోధుమలు తదితర నిత్యావసర వస్తువులను అధిక రేట్లకు విక్రయించే షాపులపై అధికారులు దాడులు చేస్తే సామాన్యుడికి తక్కువ రేట్లకు లభిస్తాయని పలువురు కోరుతున్నారు. అలాగే ఏది కొనాలన్నా ధరలు పెరిగిపోతే పేద కుటుంబాలు ఎలా బతకాలి? ప్రభుత్వం స్పందించి నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, పేదలకు ఉపశమనం కల్పించాలి” అని ప్రజలు కోరుతున్నారు.

# విశ్వవికాస్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విశ్వవికాస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ తెలిపారు.కళాశాల నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో రంగు రంగులబతుకమ్మలను పేర్చి,గౌరమ్మలను ఏర్పాటు చేసి,బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు.అనంతరం కేసరీ సముద్రం "ట్యాంక్ బండ్" లో బతుకమ్మల నిమజ్జనం చేశారు.కార్యక్రమంలోకళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బయలుదేరిన వనపర్తి జిల్లా జూనియర్ బాలికల జట్టు.

**పెబ్బేరు అక్టోబర్09 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వనపర్తి జిల్లా జట్టు శుక్రవారం రోజు బయలుదేరింది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఈ పోటీలు జరగనున్నాయి.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. కురుమయ్య జట్టు సభ్యులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ టోర్నమెంట్‌లో వనపర్తి జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. బాలికల జట్టు కూడా ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ఈసీ సభ్యుడు కమలాకర్, పెబ్బేరు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నరసింహ గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**నాగర్ కర్నూల్ :: అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో అక్టోబర్ నెలను సైబర్ అవేర్నెస్(అవగాహన) నెలగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ క్రైమ్ అవగాహన గోడ పత్రిక ను జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆగండి, ఆలోచించండి, అడుగు వేయండి,అనే మూడంచల విధానాన్ని పాటించాలని,ఇంటివద్ద నుంచే సులభంగా డబ్బు సంపాదించవచ్చని,రేటింగ్స్ ఇస్తే పార్ట్ టైమ్ ఉద్యోగాలిస్తామని పంపే వ్యాట్సాప్,టెలిగ్రామ్ మెసేజ్‌లను నమ్మవద్దని. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలను ఇస్తామని చెప్పే నకిలీ ట్రేడింగ్ యాప్‌లు,క్రిప్టో కరెన్సీ స్కీమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని,బ్యాంక్ వివరాలు,ఓటీపీ లు మరియు వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దన్నారు.ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఉచిత హెల్ప్‌లైన్ 1930 లేదా ఓఎవతీఓతీఱవ.ర్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్ ఎస్.ఐ గిరి మనోహర్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సభ్యులు తేజ శ్రీ,రవి కుమార్ పాల్గొన్నారు.




# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు బతుకమ్మ సంబరాలు





**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు ప్రిన్సిపల్స్, బండ్ల జ్యోతి కి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు కళాశాలలో విద్యార్థులతో లెక్చరర్స్ తో కలిసి ఎమ్మెల్యే సతీమణి మున్సిపల్ చైర్ పర్సన్ బతుకమ్మ ఎత్తుకొని తర్వాత బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ దసరా పండగ సెలవుల సందర్భంగా ముందుగానే పాఠశాలలో బతుకమ్మ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు పండుగ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర లో బతుకమ్మ పండగ ఆడపడుచులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే పండగని తెలిపారు రంగు రంగుల పూలతో బతుకమ్మ ను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు బతుకమ్మ పండగ ప్రాముఖ్యతను ఆడ పడుచులతో పంచుకుంటూ, బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో కోలాటాలు బొడ్డెమ్మలు వేసి ఆడి పాడి బతుకమ్మ సంబరాలను సంతోషంగా జరుపుకున్నారు



అదేవిధంగా బతుకమ్మ పండగ ముఖ్యంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలను చల్లగా చూడమని కోరుకున్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి యాదవ్,జిల్లా నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్ మాజీ ఆలయం కమిటీ డైరెక్టర్ రాధారెడ్డి,, ప్రిన్సిపల్ పాల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసులు పెండింగ్‌లో ఉంటే సహించేది లేదు..

## - దర్యాప్తులో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు

## - మాదకద్రవ్యాల కట్టడికి ప్రత్యేక నిఘా.. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించి, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యతనివ్వడంతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లాలో నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతలు, పోలీస్ స్టేషన్ల పనితీరుపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు.

### దర్యాప్తులో నాణ్యతే కీలకం

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పటిష్టమైన ఆధారాలు సేకరించాలని ఎస్పీ ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా దర్యాప్తు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

### మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం

మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. భరోసా కేంద్రాలు, షీ-టీమ్స్ ద్వారా మహిళలకు అవసరమైన సహాయాన్ని అందుబాటులో ఉంచాలని, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళలపై నేరాలు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసులు, మిస్సింగ్ కేసులు, రౌడీ షీట్ల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.



### డ్రగ్స్ దందాపై డేగకన్ను!

జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల సరఫరా, విక్రయాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని గుర్తించి, వైద్యుల సూచనల మేరకు డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా అవసరమైన చికిత్స అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. యువత, విద్యార్థులను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తత

ఆన్‌లైన్ మోసాల బారినపడిన బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సహాయం అందించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయాలని, నాట్ గ్రిడ్, గాండీవ వెబ్ అప్లికేషన్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు కార్యాచరణ

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రజలకు అందుబాటులో ఉండాలి

పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఇతర ఇన్‌స్పెక్టర్లు, ఐటీ సెల్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవి, ఇతర ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లి లింక్ కెనాల్ అలైన్‌మెంట్ మార్పునకు మంత్రి సానుకూల

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఆలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు,సింధనూర్ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్

**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్)**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ లింక్ కెనాల్‌ను ఆర్డీఎస్ కాలువకు 43.85 కిలోమీటర్ వద్ద, 12వ డిస్ట్రిబ్యూటర్ సమీపంలో అనుసంధానం చేయాలని ఆలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేవిజయుడు, సింధనూర్ గ్రామ సర్పంచ్ ఇంద్రసేన గౌడ్ శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అలాగేప్రస్తుత అలైన్‌మెంట్ కారణంగా సింధనూర్, కొత్తపల్లి, కుట్కనూర్, తొత్తినోని దొడ్డి గ్రామాలకు చెందిన సుమారు 1,500 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం దెబ్బతింటుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అలైన్‌మెంట్ మార్చాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అలాగే ఆర్డీఎస్ కాలువకు నీటిని విడుదల చేయడంతో పాటు, 99, 100 ప్యాకేజీల పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ని విజ్ఞప్తి చేశారు.

# వెన్నచేడ్ పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య గండేడ్ ప్రజాజ్యోతి: గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామ పీఎం శ్రీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించి, ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ పుష్పలత గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటు దొంగ, సింహాసనాన్ని వదిలిపెట్టు

**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

భారత ప్రజాస్వామ్యం కోసం పాటించే “నల్ల దినం“ సందర్భంగా, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమరావు అంబేద్కర్ స్మృతిలో దంతేవాడలో కాంగ్రెస్ సభ్యులు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్








మాజీ ఎమ్మెల్యే, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ఇంచార్జి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు విజయావకాశాలు!

## - ఉద్యోగులు, నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పై తీవ్ర అసంతృప్తి
## - పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (పజా జ్యోతి బ్యూరో):**

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఉద్యోగులు, నిరుద్యోగుల్లో ఉన్న అసంతృప్తి నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించేందుకు పుష్కలమైన అవకాశాలున్నాయని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పార్టీ నాయకులు ఎన్నికల వ్యూహంపై చర్చించారు.

### ఉద్యోగులు, నిరుద్యోగుల్లో నిరాశ: బీఆర్ఎస్

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా యువత, ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ చెల్లింపులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాల విషయంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని కూడా యువతలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే అర్హులైన పట్టభద్రులు నిబంధనల ప్రకారం తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. గత ఎన్నికల్లో ఓటు వేసినవారు సైతం ప్రస్తుత ఎన్నికల కోసం మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబాల్లోని పట్టభద్రులతో పాటు పరిసర ప్రాంతాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి, నవంబర్ 6వ తేదీలోగా ఓటరు నమోదుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదుతోనే బాధ్యత ముగియదని, ఎన్నికల సమయంలో పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు.

### రైతుల సమస్యలపై పోరాటం

జిల్లాలో రైతులకు అన్యాయం జరిగితే వారి పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల పొలాలకు సాగునీరు అందే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. సాగునీరు విడుదల చేయాలని కోరిన రైతులపై కేసులు నమోదు చేయడం



సరికాదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా కొనసాగించలేకపోతోందని నాయకులు ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని పేర్కొంటూ, ఈ అంశాలను పట్టభద్రులకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి: లక్ష్మారెడ్డి

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రతి నాయకుడు, కార్యకర్త తమ ఇళ్లలోని పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడంతో పాటు, తమ పరిచయాల్లోని అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు సమన్వయంతో పనిచేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మహబూబ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ నరేందర్, సీనియర్ నాయకులు మధుమోహన్, శ్రీశైలం, నవకాంత్, సిద్దికి, ఖలీం, రమేష్ నాయక్, రవికిషన్ రెడ్డి, జంబులయ్య, చెన్నయ్య, శ్రీనివాస్, అహ్మదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.. అయిజ మున్సిపాలిటీలో మూడు భవనాలు సీజ్!

**ఆలంపూర్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ చట్టం2019 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మూడు భవనాలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. సంబంధిత భవన యజమానులకు నిబంధనల ప్రకారం అవసరమైన నోటీసులు జారీ చేసిన అనంతరం, తేదీ 09.10.2026 శనివారం మధ్యాహ్నం ఆయా భవనాల్లోని సంబంధిత పోర్షన్లను సీల్ చేశారు. పూర్తి వివరాలకు వెళితే ఎన్.ఆర్. జనార్దన్‌కు సంబంధించిన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహిస్తున్న ఆర్.ఆర్. బ్రదర్స్ కిరాణం మరియు ధనలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పోర్షన్లతో పాటు, కుమ్మరి బుడ్డన్నకు సంబంధించిన భవనం మరియు చిన్న పోలుకల్‌కు సంబంధించిన భవనాలపై కూడా సీలింగ్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలు, భవన యజమానులు మరియు వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేస్తూ, భవన నిర్మాణాలు చేపట్టే ముందు సంబంధిత మున్సిపల్ అనుమతులు తప్పనిసరిగా పొందాలని, అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టి, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ నిబంధనలను పాటిస్తూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.





# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి అండ

## - ఇద్దరు లబ్ధిదారులకు రూ.1.45 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంది. మహబూబ్‌నగర్, హన్వాడ మండలాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వడ్ల జయశ్రీకి రూ.85 వేల చెక్కును, హన్వాడ మండలం దాచకపల్లి గ్రామానికి చెందిన అనుపటి వెంకటయ్యకు రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందడం ఉపశమనం కలిగిస్తుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అనారోగ్యం, వైద్య ఖర్చులు వంటి ఆర్థిక భారాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో తోడ్పాటునిస్తుందని తెలిపాయి.ఇద్దరు లబ్ధిదారులకు కలిపి రూ.1.45 లక్షల ఆర్థిక సహాయం అందించారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. రైతులకు ముందస్తు ప్రణాళిక.!

## - మహబూబ్‌నగర్ జిల్లాలో 37 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి
## - వరి సాగు 2 లక్షల నుంచి 90 వేల ఎకరాలకు కుదింపు
## - కందులు, ఉద్యానవన పంటల సాగు పెంపునకు ప్రణాళికలు



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి బ్యూరో):**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, గ్రామీణ ఉపాధి రంగాల్లో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, పంట నష్టాల తీవ్రత, రబీ సాగు ప్రణాళికలను వివరించారు.

### 37 వేల ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం!

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల కారణంగా సుమారు 12,974 ఎకరాల్లో పంటలు ఒత్తిడికి గురికాగా, దాదాపు 37 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని కలెక్టర్ వెల్లడించారు. ప్రధానంగా మొక్కజొన్న, పత్తి పంటలు వర్షాభావంతో తీవ్రంగా ప్రభావితమైనట్లు తెలిపారు. సీసీ కుంట మండలంలో 61 శాతం వర్షపాతం లోటు నమోదైందని, కరువు నిబంధనల ప్రకారం ఆ మండలం కరువు పరిధిలోకి వస్తుందని వివరించారు. మరో నాలుగు మండలాల్లోనూ 50 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైనట్లు పేర్కొన్నారు.

### వరి సాగుకు కత్తెర.. ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం!

రాబోయే రబీ సీజన్‌లో నీటి లభ్యత, వర్షాభావ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పంటల సాగు ప్రణాళికను రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వరి సాగు విస్తీర్ణాన్ని గతంలో ఉన్న రెండు లక్షల ఎకరాల నుంచి సుమారు 90 వేల ఎకరాలకు తగ్గించాలని ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు.అదే సమయంలో నీటి వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నారు. కంది సాగు విస్తీర్ణాన్ని 12 వేల ఎకరాల నుంచి 19 వేల ఎకరాలకు, ఉద్యానవన పంటల సాగును 17 వేల ఎకరాల నుంచి 23 వేల ఎకరాలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు.

### తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో కరువు పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మండలాల వారీగా వర్షపాతం లోటు, పంటల పరిస్థితి, భూగర్భ జలాల లభ్యత, తాగునీటి అవసరాలు, గ్రామీణ ఉపాధిపై సమగ్ర నివేదికలు రూపొందించాలని సూచించారు. నీటి సంరక్షణలో భాగంగా వి.బి.జి. రామ్‌జీ పథకం కింద నీటి కుంటల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా, ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ అందుబాటు, గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.

### పంచాయతీల వారీగా తాగునీటి ప్రణాళిక

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జెడ్పీ సీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీల వారీగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకొని తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ నీటి వనరుల వినియోగం తదితర అంశాలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డీఆర్వో ఎ. నిర్మల, జెడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి నర్సింహులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వేణుగోపాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏ టి ఆర్ పాఠశాల లో పూల పండుగ

## - ఆటపాటలతో అలరించిన విద్యారులు.....

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మహమ్మదాబాద్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి)**

మండలకేంద్రంలో ని ఏ టి ఆర్ పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల అందం మాత్రమే కాదని తెలంగాణ ఆడపడుచులకు ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడం వల్ల మన తెలంగాణ చరిత్ర తో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయం గురించి తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో కానిస్టేబుల్ మృతి

**ఇటిక్యాల ,ఎర్రవల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్ 09:**



ఎర్రవల్లి చౌరస్తా పదవ బెటాలియన్ లో టీజీ ఎస్పీ 646 ,2024 సంవత్సరం బ్యాచ్ కు చెందిన వ్యక్తి మినిగ వెంకటేష్,( 27) ఎర్రవల్లి చౌరస్తాలో కిరాయి ఇల్లు తీసుకొని నివాసం వుండగా అతని అనారోగ్యం పరిస్థితి కుటుంబ కలహాలతో విసిగిపోయి 8- 10- 2026 నాడు చనిపోవడం జరిగింది అని మృతుడి యొక్క తండ్రి రామాంజనేయులు తెలిపారు అని ఇటిక్యాల ఎస్సై కె.రవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కానిస్టేబుల్ ది సొంత గ్రామం వెంకటాపూర్ ఎమ్మిగనూరు మండలం కర్నూలు జిల్లా.